# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 11 | 13.09.2025 | శనివారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




యూరియా కోసం

## రెడ్డెక్కిన రైతులు

■ మద్దతు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

2 లో



రాజకీయాలకు అతీతంగా

## అభివృద్ధి చేస్తున్నాం

■ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

2 లో



## మీ బడి బాగుంది

■ అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

2 లో



# పల్లెల్లో పాలన అంతంత మాత్రమే?

- కార్యదర్శుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు..!
- విషయం తెలియనట్టుగా వారివ్యవహార శైలి..
- నోటీసులు ఇచ్చి సరిపెట్టుకుంటున్న వైనం!
- నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారుల వ్యవహారం..

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :**

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. అలాంటి పల్లెలు, అక్కడ నివసించే ప్రజలు బాగుంటేనే మనమందరం బాగుంటాం. కానీ పల్లెల్లో ప్రజాపాలన గాడి తప్పుతోంది. క్రమేణ పాలన కూడా కొరవడుతుంది. వాస్తవానికి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియాలన్నా.. గ్రామానికి సంబంధించిన ఏ పనైనా పూర్తి కావాలన్నా.. పంచాయతీ కార్యదర్శులు కీలకం. కానీ గత రెండేళ్లుగా సర్పంచులు లేకపోవడంతో కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పాలనలో తమకు ఎదురేలేదని నిరూపించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు, ఇతరత్రా పత్రాలు జారీ చేస్తూ తమకేమీ తెలియనట్లుగా ఉంటున్నారు. పెద్ద పెద్ద గ్రామాల్లో ఇటీవల అక్రమ నిర్మాణాలు, కట్టడాలు వెలుస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఇలాంటివి ఎక్కువగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాక పాలకుర్తి నియోజకవర్గంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇక ఏదైనా సమాచారం అడిగితే తమ దృష్టికి రాలేదని, గతంలోని వారికి నోటీసులు ఇచ్చామని తేలిగ్గా సమాధానం ఇస్తూ దాటవేస్తు



న్నారు. పాలకుర్తి పట్టణంలో అక్రమ నిర్మాణాలు కోకోల్లులుగా ఉన్నాయి. ప్రధాన రోడ్లను ఆనుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. గల్లీలో సైతం నిర్మాణాల నిబంధనలు గాల్లో దీపంలా మారాయి. ఇలాంటి వాటిని పట్టించుకోవాల్సిన కార్యదర్శులు తమకేమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక శుభ్రత, వీధి దీపాల ఏర్పాటు విషయంలో మా వద్ద డబ్బుల్లేవు.. ఇప్పుడేం చేయలేం.. అన్నట్లుగా ఉంటున్నారు. దీంతో పల్లెల్లో ప్రజలకు ఇబ్బందులు మాత్రం ప్రతిరోజు తప్పడం లేదు.

పాలకుర్తి మండలంలో ఓ పంచాయతీ కార్యదర్శి ఓ వ్యక్తికి సంబంధించిన కీలకమైన పత్రం జారీ చేయడానికి నానా ఇబ్బందులు పెట్టారు. కాలయాపన చేస్తూ లేనిపోని కొర్రీలు పెట్టారు. చివరకు అన్ని పత్రాలు చూపిన ఆన్‌లైన్‌లో అప్లై చేసిన పత్రం మాత్రం ఇవ్వడానికి వెనుకడుగు చేశారు. విషయం బయటకు రావడంతో రహస్యంగా పత్రాన్ని అందజేశారు. ఓ పెద్ద గ్రామంలో ఇటీవల ఓ వ్యక్తికి సంబంధించిన ఇంటి రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలను జారీ చేయడానికి కొంతమేర నగదు కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ కుటుంబ సభ్యులే స్వయంగా చెబుతున్నారు కూడా. సాంకేతిక యుగంలో అన్ని మారుతున్న కొందరు ప్రభుత్వ సిబ్బంది మాత్రం మారడం లేదని వాదనలు కాస్త బలంగానే వినిపిస్తున్నాయి. ఇకనైనా వారు మారాలని ఆశిద్దాం.

"

### పారదర్శకంగా పనిచేయాలి

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రతినిత్యం ఎంతో పారదర్శకంగా విధులు నిర్వహించాలి. ప్రజలకు అనుక్షణం సేవలందించాలి. సేవలలో ఎలాంటి పొరపాట్లు చేయడానికి వీల్లేదు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పకడ్బందీగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలి.

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







# రాయపర్తిలో కాసేపు ఉద్రిక్తత

- **యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు**
- **మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి నిరసన**

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. యూరియా కొరతకు నిరసనగా శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నదాతలు ధర్నా చేపట్టడంతో ఉద్రిక్తతకు దారితీసింది. మద్దతు తెలిపేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడకు చేరుకోవడంతో రైతులు ప్రదర్శనగా వెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత, తోపులాట నెలకొంది. రైతుల ధర్నాకు బీఆర్ఎస్ కూడా మద్దతు తెలపడంతో జాతీయ రహదారిపై కాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు దయాకర్ రావును అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.



# హత్య కేసులో నిందితుల అరెస్టు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండలం కొండాపురం శివారు పెద్ద తండాలో ఈనెల 9న ఆస్తికోసం కూతురు, అల్లుడు ఇద్దరు మరో వ్యక్తితో కలిసి అత్తను హత్య చేసిన సంఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆయా కేస్ వివరాలను వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య శుక్రవారం మీడియాకు వివరించారు. ఈనెల 9న బాదావత్ లక్ష్మి(42)ని కూతురు సంగీత అల్లుడు వీరన్న అర్ధరాత్రి కారులో వచ్చి హత్య చేశారు. నిద్రిస్తున్న ఆమె ముఖంపై దిండు పెట్టి ఊపిరాడనీయాకుండా చంపేసి హైదరాబాద్ కు పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను రెండు రోజులు కాకముందే అరెస్టు చేసి పట్టుకున్నారు. ఆస్తి కోసమే లక్ష్మిని చంపినట్లు కూతురు, అల్లుడు ఒప్పుకున్నారు. గతంలో కొంతమేర భూమి అమ్మి 8 తులాల బంగారం, మూడు లక్షల నగదు ఇచ్చిందని, మరో ఐదు లక్షలు లక్ష్మి దగ్గర ఉండడంతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె ఒప్పుకోక పోవడంతో పథకం ప్రకారం హత్య చేశారు. నిందితులను రిమాండ్ కు తరలించామని ఏసిపి తెలిపారు. సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ పాల్గొన్నారు.



# మీ బడి బాగుంది

- **అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కితాబు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి ప్రైమరీ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్, డీఈవో పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ప్రీ ప్రైమరీ పిల్లలను, గదులను పరిశీలించారు. విద్య బోధన, వసతుల కల్పన, ఇతరత్రా అంశాలకు సంబంధించినటువంటి ఆదేశాలిచ్చారు. పాఠశాల వాతావరణాన్ని, పాఠశాలలో ఉన్నటువంటి స్వచ్ఛత, పరిశుభ్రతను గమనించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉన్నటువంటి లైబ్రరీ, టిఎల్ఎం ను చూడడంతో పాటు విద్యార్థులతో స్వయంగా చదివించారు. కిచెన్ గార్డెన్, పరిసరాలనులను చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ , మిగతా ఉపాధ్యాయులను అభినందించారు. ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ డిపిఓ స్వరూప మేడం, జిల్లా ఏఎంఓ శ్రీనివాస్, పాలకుర్తి మండల ఎంపీడీవో రవీందర్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, సిఆర్పి కిషన్ , తాడూరి రమేష్ ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.





# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 4 వ డివిజన్ జ్యోతి బసు నగర్, 53 వ డివిజన్ సరస్వతి నగర్ లో రూ.92.50 లక్షలతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 80% పనులను పూర్తి చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు.

# హోంగార్డుకు ఆర్థిక సాయం



**పాలకుర్తి వాణి, హన్మకొండ :** హన్మకొండ ట్రాఫిక్ విభాగంలో హోమ్ గార్డుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురైన స్థానిక హాస్పటల్ నందు చికిత్స కొద్ది రోజుల క్రితం మరణించారు. హోంగార్డ్ శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో తన వంతు సహకారం అందించిన ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీత రెడ్డి పిలుపునందుకొని ట్రాఫిక్ సిబ్బంది తన వంతు సహకారంగా జమచేసిన 72వేల రూపాయలకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అదించిన ట్రాఫిక్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి,ఎస్. ఐలు కొమురెల్లి, ఫసిద్దీన్, విజయ్ కుమార్ తో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజా ప్రభుత్వంలో కార్పొరేట్ విద్య

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ప్రజా ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. శుక్రవారం హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టగ.. జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్, ఎస్పీ సి.హెచ్ రూపేష్ ఐపీఎస్ గారితో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును విద్యార్థి దశలోని తీర్చిదిద్దుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్య, విలువలను నేర్చుకోవాలని కోరారు. అంకిత భావం క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో దాతలు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్, అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341